క్రీడాకారులతో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

- జడ్పీ చైర్‌పర్సన్ అరుణ
- కేజీబీవీ పాఠశాల జిల్లా స్థాయి క్రీడా పోటీల ప్రారంభం

తెలంగాణ చౌక్, డిసెంబర్ 19: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మినీస్టేడియంలో కస్తూర్బాగాంధీ పాఠశాలల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళతో కలిసి ప్రారంభించి, మాట్లాడారు. విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి క్రీడలు తోడ్పడుతాయని పేర్కొన్నారు. ఆడపిల్లలు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. జిల్లాస్థాయిలో రాణించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఇక్కడ జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, కౌన్సిలర్ రాపెల్లి అరుణ లక్ష్మీనారాయణ, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ దేవత ప్రభాకర్, జిల్లా కో ఆర్డినేటర్ పద్మజ, తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

గ్రామ పంచాయతీలుగా విలీన గ్రామాలు

- మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ
- ఎమ్మెల్యే కేటీఆర్ సూచన మేరకు తీర్మానం

సిరిసిల్ల టౌన్, డిసెంబర్ 19: మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామాలను గ్రామ పంచాయతీలుగా యథావిధిగా మార్పు చేసేందుకు తమవంతు కృషి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పేర్కొన్నారు. మంగళవారం సిరిసిల్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అభివృద్ధిలో భాగంగా ఏడు గ్రామాలను మున్సిపల్‌లో విలీనం చేసినట్లు తెలిపారు. విలీన గ్రామాల ప్రజల విజ్ఞప్తి మేరకు గ్రామాలను తిరిగి గ్రామ పంచాయతీలుగా కొనసాగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు గత ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే కేటీఆర్ చెప్పారన్నారు. ఈ మేరకు విలీన గ్రామాలను గ్రామ పంచాయతీలుగా మార్పు చేస్తూ మున్సిపల్ తీర్మానం చేయాలని కేటీఆర్ సూచించినట్లు తెలిపారు. ఈ మేరకు రాబోయే పాలకవర్గ సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేయనున్నట్లు వెల్లడించారు. వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే కేటీఆర్, పాలకవర్గ సభ్యుల సహకారంతో విలీన గ్రామాలను తిరిగి గ్రామ పంచాయతీలుగా మార్చాలని పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేయనున్నట్లు వెల్లడించారు. విలీన గ్రామాలను జీపీలుగా మార్పు చేయాలని ఎమ్మెల్యే కేటీఆర్ సూచించడం హర్షణీయమని కౌన్సిలర్లు పోచవేని ఎల్లయ్య, దార్ల సందీప్, రెడ్యానాయక్ అన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు దార్నం అరుణ, లింగంపల్లి సత్యనారాయణ, ఆకుల కృష్ణ, అన్నారం శ్రీనివాస్, నాయకులు అడ్డగట్ల మురళి, కల్లూరి మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ గసికంటి ప్రభాకర్, S/o పోచయ్య, R/o. యానగల్ గ్రామం, చందుర్తి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించమన్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి గూన & రేకుల ఇల్లు H.No. 5-94 మరియు దీని యొక్క ఖాళీస్థలం మొత్తం విస్తీర్ణం 242 చ.గజాలు, యానగల్ గ్రామం, చందుర్తి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 19-12-2023 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి।। రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ దర్ర గంగాజమున, D/o రాములు, W/o ఉరడి వేణు, R/o. బావుసాయిపేట గ్రామం, కోనరావుపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన RCC బిల్డింగ్ H.No. 3-15 మరియు దీని యొక్క ఖాళీస్థలం మొత్తం విస్తీర్ణం 536.20 చ.గజాలు, బావుసాయిపేట గ్రామం, కోనరావుపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 19-12-2023 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి।। రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ శివరాత్రి శోభరాణి, W/o లక్ష్మన్, R/o. కిష్టునాయక్ తాండ, రాజన్నపేట గ్రామం, ఎల్లారెడ్డిపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన RCC బిల్డింగ్ H.No. 3-127/8A మరియు దీని యొక్క ఖాళీస్థలం మొత్తం విస్తీర్ణం 155 చ.గజాలు, కిష్టునాయక్ తాండ, రాజన్నపేట్ గ్రామం, ఎల్లారెడ్డిపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 19-12-2023 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి।। రాజన్న సిరిసిల్ల.

ఆశీర్వదిస్తూ..పరామర్శిస్తూ..

- కార్మిక క్షేత్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన
- నూతన వధూవరులను ఆశీర్వదించిన రామన్న • బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ)/ సిరిసిల్ల/ ముస్తాబాద్/ గంభీరావుపేట/ఎల్లారెడ్డిపేట: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ మంగళవారం సిరిసిల్ల నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. గంభీరావుపేట, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండలాలతో పాటు సిరిసిల్ల పట్టణంలో పర్యటించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అందరినీ పలుకరిస్తూ, పరామర్శిస్తూ బాగోగులు అడిగి తెలుసుకున్నారు.

గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో కొత్తింటి బాలమణి-వెంకట్‌రెడ్డి కొడుకు వివాహ విందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ హాజరై నూతన వధూవరులు సందీప్-భావనను ఆశీర్వదించారు. దిడ్డిస్వామి-దివ్య దంపతులను ఆశీర్వదించారు. ఇక్కడ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, సెస్ డైరెక్టర్ గౌరి నేని నారాయణ రావు, సర్పంచులు సిరిగిరి లక్ష్మి, బాల్య, అల్లె సత్యం, ఎంపీటీసీ ముడావత్ కవిత, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, కొత్తింటి హన్మంతరెడ్డి, కమ్మరి రాజారాం, కొత్తింటి శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, వేణు, రాజు, శేఖర్‌గౌడ్, నాగరాజుగౌడ్, అంబర్ సింగ్, ఎర్ర రామాంజగౌడ్, రాజిరెడ్డి, అంజిరెడ్డి ఉన్నారు.

ముస్తాబాద్‌లో ఇటీవల మరణించిన రాచమడుగు కిషన్‌రావు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కేటీఆర్

ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి ఎంపీటీసీ ల్యాగల శ్రీనివాస్‌రెడ్డి తండ్రి పాపిరెడ్డి, ముచ్చ సత్తిరెడ్డి తల్లి రాజమ్మ, బొప్పాపూర్‌లో మాజీ సర్పంచ్ రామ భీమేశ్ తల్లి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఇక్కడ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, నాయకులు పాశం దేవారెడ్డి, అందె సురేశ్, రాగం ఎల్లయ్య, తీగల ప్రకాశ్, ఎండీ జబ్బార్, అంజాగౌడ్, ఇల్లెందుల శ్రీనివాస్‌రెడ్డి, మొడ్సు దేవారెడ్డి, బొమ్మ నవేని సత్యం, ముత్యాల శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మామిండ్ల తిరుపతిబాబు ఉన్నారు.

సిరిసిల్ల పట్టణంలోని బీవైనగర్‌లో ఇటీవల మృతి చెందిన దార్ల వీరేశం కుటుంబ సభ్యులైన కౌన్సిలర్ దార్ల కీర్తన, బీఆర్ఎస్ నాయకుడు సందీలను పరామర్శించారు. వీరేశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవార్డులో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ బీఆర్ఎస్ నాయకుడు తవుటు కనకయ్య మృతి చెందిగా, ఆయన కుటుంబ సభ్యులు టీవీ నారాయాణ, మధు, చందును పరామర్శించారు. కనకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అన్ని విధాలుగా అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్మిక నాయకుడు, ఉద్యమ నేత తవుటు కనకయ్య విగ్రహాన్ని సుందరయ్యనగర్‌లో ఏర్పాటు చేయాలని సీఐటీయూ నాయకుడు మూషం రమేశ్ వినతిపత్రం అందించగా, రామన్న సానుకూలంగా స్పందించారు. కౌన్సిల్‌లో తీర్మానం చేయించి విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మర మగ్గాల కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కేటీఆర్ వెంట జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, కౌన్సిలర్ తుమ్మ రాజు, బీఆర్ఎస్ నాయకులు బొల్లి రామ్మోహన్, బింగి ఇజ్జగిరి, ఆంజనేయులు, దత్తాద్రి, ఉన్నారు.

ముస్తాబాద్‌లోని అయ్యప్ప దేవాలయంలో ఈ నెల 24 నుంచి మూడు రోజులపాటు నిర్వహించే అయ్యప్ప మహా మండల పడిపూజకు రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆహ్వానించారు. ఈ మేరకు ఎంపీపీ జనగామ శరత్‌రావు, ఆలయ కమిటీ చైర్మన్ చీటి జితేందర్‌రావు, ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, లక్ష్మీకాంతరావు, నర్సింరావు, మైలారం యాదవ్ రామన్నకు ఆహ్వాన పత్రిక అందించారు. ముస్తాబాద్ మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య కుమారుడు రాజు-సాయిపూజ వివాహం ఇటీవల కాగా, నూతన వధూవరులను రామన్న ఆశీర్వదించారు. అలాగే మండల కేంద్రంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాచమడుగు సంతోష్‌రావు తండి కిషన్‌రావు ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కిషన్‌రావు ఆత్మకు శాంతి కలుగాలని కోరారు. నామాపూర్‌లో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు తాడెపు రవి తండ్రి బాలమల్లు ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పించారు. గూడెంలో మాజీ సర్పంచ్ అవునూరి ఎల్లం కూతురు దీపిక వివాహం ఈనెల 22న జరుగనుండగా, నూతన వధువును రామన్న ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ సర్పంచ్ గాండ్ల సుమతి, బీఆర్ఎస్ నాయకులు బత్తుల అంజయ్య, రమేశ్‌రెడ్డి, కొమ్ము బాలయ్య, దేవరాజు ఉన్నారు.

సిరిసిల్లలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు తవుటు కనకయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్

సిరిసిల్ల పట్టణంలో బీఎర్ఎస్ నాయకుడు దార్ల సందీప్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కేటీఆర్

గంభీరావుపేట: నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ప్రజలకు రుణపడి ఉంటా

- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

బోయినపల్లి, డిసెంబర్19: తనను గెలిపించిన ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటిసారి మండలానికి మంగళవారం రాగా నర్సింగాపూర్ వద్ద మేడిపల్లి మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. నీలోజీపల్లిలోని రామాలయం, హనుమాన్, ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేశారు. కొదురుపాకలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. ఇక్కడ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు రవీందర్, మండలాధ్యక్షుడు రమణారెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, బోయినపల్లి సింగిల్‌విండో చైర్మన్ వెంకట రామారావు, మాన్వాడ సింగిల్‌విండో చైర్మన్ దుర్గారెడ్డి, మాజీ జడ్పీటీసీ లక్ష్మీపతిగౌడ్, నాయకులు ఉన్నారు.

నీలోజిపల్లి రామాలయంలో పూజలు చేస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నాయకులు

పాఠశాల మరమ్మతుకు ఎన్ఆర్ఐ విరాళం

వేములవాడ రూరల్, డిసెంబర్ 19 : వేములవాడ రూరల్ మండలం పట్టెంల గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ పచ్చిమట్ల తిరుపతి గ్రామంలోని పాఠశాల మరమ్మతుల కోసం విరాళం అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ పేర్కొన్నారు. అమెరికాలో ఉంటున్న ఎన్ఆర్ఐ తిరుపతి పాఠశాల మరమ్మతుల కోసం రూ.30 వేలను అందజేశారన్నారు. కాగా, చెక్కును ఎస్ఎంసీ చైర్మన్ ఆంజనేయులు చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు అందజేశారు. ఇక్కడ ఆకుల మహేశ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఓటరుగా నమోదు కావాలి

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 19: 18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని తహసీల్దార్ రామచంద్రం సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఓటరు నమోదు ప్రక్రియపై ట్రెయినర్లతో బీఎల్‌వోలకు శిక్షణ ఇప్పించారు. ఇక్కడ ఎంపీడీవో చిరంజీవి, డీటీ జయంత్‌కుమార్, అధికారులు ఉన్నారు.

తంగళ్లపల్లి ఠాణాలో విశ్రాంతి గదులను ప్రారంభిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

సంక్షేమానికి ప్రాధాన్యం కల్పిస్తాం

- ఎస్పీ అఖిల్ మహాజన్
- తంగళ్లపల్లి ఠాణాలో పోలీస్ సిబ్బంది విశ్రాంతి గదులు ప్రారంభం

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 19: పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. తంగళ్లపల్లి ఠాణాలో పోలీస్ సిబ్బంది కోసం నిర్మించిన వసతి గదులను మంగళవారం ఆయన ప్రారంభించి, మాట్లాడారు. తంగళ్లపల్లి పోలీస్‌స్టేషన్‌ను సందర్శన సమయంలో విశ్రాంతి గదులు లేక ఇబ్బందిపడుతున్నామని సిబ్బంది తమ దృష్టికి తీసుకురావడంతో ప్రస్తుతం గదులను నిర్మించినట్లు చెప్పారు. 24గంటలు విధులు నిర్వర్తించే సిబ్బందికి తగిన విశ్రాంతి అవసరమని, అందుకు అనుగుణంగానే పోలీస్‌స్టేషన్‌లో విశ్రాంతి గదులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. సమర్థవంతంగా విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీకి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల రూరల్ సీఐ సదన్‌కుమార్, సీఐ ఉపేందర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజన్నను దర్శించుకున్న అదనపు కలెక్టర్

అదనపు కలెక్టర్‌కు స్వామి వారి ప్రసాదాన్ని అందజేస్తున్న అర్చకులు

వేములవాడ టౌన్, డిసెంబర్ 19 : వేములవాడ శ్రీపార్వతీ రాజరాజేశ్వర స్వామి వారిని మంగళవారం అదనపు కలెక్టర్ పూజారి గౌతమి కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకొని కోడెమొక్కు చెల్లించుకున్నారు. ఆలయంలో వారికి ప్రధానార్చకుడు నమిలకొండ ఉమేశ్ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వచనం చేయగా, ఆలయ ఉప ప్రధానార్చకుడు దుమాల నాగరాజు వారికి స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

రేషన్ బియ్యంతో పోషకాహారం

కలెక్టరేట్, డిసెంబర్ 19: రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా అందించే రేషన్ బియ్యం పోషక విలువలతో కూడుకున్న దని జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్‌రెడ్డి పేర్కొన్నారు. రేషన్ బియ్యం ప్లాస్టిక్ బియ్యంగా దుష్ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రేషన్‌కార్డు ఉన్న వినియోగదారుడికి ప్రభుత్వం ఉచితంగా బియ్యం సరఫరా చేస్తుందన్నారు. బియ్యం, ఇతర ఆహార ధాన్యాలలో పోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ కలిపి సరఫరా చేయడం ద్వారా పోషకాహార లోపాన్ని నివారించవచ్చని కేంద్రం భావిస్తోందన్నారు. ఇప్పటికే కేంద్రం కొన్ని జిల్లాల్లో ప్రయోగాత్మక పంపిణీని ప్రారంభించిందన్నారు. బియ్యం ప్రతి క్వింటాలుకు కిలో చొప్పున కలిపి ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. ఈ బియ్యం నీటితో కడిగినపుడు పైకి తేలుతూ ఉంటాయని, వీటిని ప్లాస్టిక్ బియ్యంగా పరిగణించకూడదని తెలిపారు.

చెక్కపల్లిలో న్యాయవిజ్ఞాన సదస్సు

వేములవాడ రూరల్, డిసెంబర్ 19: వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేములవాడ సివిల్ జడ్జి సత్తు రవీందర్ హాజరై మాట్లాడారు. గ్రామాల్లో ఎక్కువగా భూ సమస్యలు వస్తున్నాయని, భూ పంపిణి చేసుకునేటప్పుడు పకడ్బందీగా ఒప్పందాలు చేసుకోవాలన్నారు. అలాగే భూసమస్యల పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇక్కడ సర్పంచ్ అడ్డిక జైపాల్‌రెడ్డి, న్యాయవాదులు గంగరాజు, మహేందర్, గడ్డం సత్యనారాయణరెడ్డి, మహిళా న్యాయవాది నాయిమా నాసారి, ఏఎస్ఐ లాగుపతి నాయక్, కోర్టు కానిస్టేబుల్ రమేశ్, తదితరులు ఉన్నారు.

బాయ్స్ హాస్టల్ తనిఖీ

చందుర్తి, డిసెంబర్ 19: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ బాయ్స్ హాస్టల్‌ను జిల్లా మత్స్యశాఖ అధికారి శివప్రసాద్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. మూత్రశాలలు, స్నాన గదులను పరిశీలించారు. అలాగే వంటగది సిబ్బంది, విద్యార్థుల హాజరుశాతాన్ని తనిఖీ చేశారు. విజిటర్స్, డాక్టర్ విజిట్, రిజిస్టార్లను ఆహార నిల్వలా రిజిస్టర్‌ను పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు ఉండాలని హాస్టల్ హెచ్ డబ్ల్యూవోను ఆదేశించారు. ఇక్కడ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీంద్రస్వామి ఉన్నారు.

కోతిని తప్పించబోయి..

- పోచెట్టిపల్లిలో ఆటో బోల్తా
- ఇద్దరు మహిళలు మృతి

వేములవాడ రూరల్, డిసెంబర్ 19: కోతిని తప్పించబోయి ఓ ఆటో బోల్తా పడింది. ఈఘటనలో ఇద్దరు మహిళలు మృతి చెందడం కలివిడివేసింది. వేములవాడ రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వేములవాడ మండలం చింతల్‌ఠాణాకు చెందిన పది మంది చందుర్తి మండలం మర్రిగడ్డలో వరినాట్లు వేసేందుకు మంగళవారం ఉదయం వెళ్లారు. తిరిగి సాయంత్రం వచ్చే క్రమంలో పోచెట్టిపల్లి వద్ద కోతి రోడ్డుకు అడ్డగా రావడంతో దానిని తప్పించే క్రమంలో ఆటో బోల్తా పడింది. ఈ క్రమంలో జాతరగొండ మల్లవ్వ (55), బాలవ్వ(58) మృతి చెందారు. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

విద్యార్థుల ప్రతిభ

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 19: ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల్లో భాగంగా బొప్పాపూర్‌కు చెందిన పలువురు విద్యార్థులు ఖోఖోలో ఉత్తమ ప్రతిభ చూపారు. అండర్-14 విభాగంలో డీ శ్రీజ, డీ రిషిత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ ప్రభాకర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులను సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కొండాపురం బాల్‌రెడ్డి, ఎంపీటీసీ ఇల్లెందుల గీతాంజలి, ఉపాధ్యాయులు అభినందించారు.

గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి

ముస్తాబాద్, డిసెంబర్ 19: గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి చెందిన ఘటన కొండాపూర్ గ్రామంలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. కొండాపూర్ గ్రామానికి చెందిన గూడెపు సతీశ్(37) పదేండ్లుగా ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం మొఖం కడుకుంటుండగా గుండెపోటు రావడంతో ఒక్కసారిగా కుప్పకులాడు. కుటుంబ సభ్యులు గమనించి దవాఖానకు తరలించేలోగా మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. కాగా, సతీశ్‌కు భార్య వనిత, కూతురు ప్రశస్త(10), కొడుకు జెస్విన్(7) ఉన్నారు.

గూడెపు సతీశ్ (ఫైల్)

బయోపిక్ సీడీ ఆవిష్కరించిన విప్

వేములవాడ టౌన్: బయోపిక్ సీడీని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్/కోనరావుపేట/చందుర్తి, డిసెంబర్ 19: కళాకారుడు ఎల్ల పోశెట్టి బయోపిక్ సీడీని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. కళారంగానికి ఎనలేని సేవలు చేస్తున్న పోశెట్టిపై బయోపిక్ తీయడం సంతోషకరమన్నారు. అలాగే కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటైన పెట్రోల్ బంక్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. గ్రామానికి చెందిన బొడ్డు బాబు ఇటీవల బెహరన్‌లో మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. అలాగే చందుర్తి బండపల్లికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కొండ బాల కృష్ణగౌడ్, గడ్డం ముకుందరెడ్డి ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కోనరావుపేట, డిసెంబర్ 19: ధర్మారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎస్‌జీఎఫ్ అండర్-14 ఖోఖో విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ మొహియుద్దీన్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని రాఘవపూర్ పాఠశాలలో ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలు జరుగగా, రుచిత, రామిడి శివసాయి సత్తాచాటారు. ఈ నెల 20 న